RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

రైతుబంధు ఎగొట్టి గొప్పలు చెప్పారు. మాజీ మంత్రి హరీశ్‌రావు

2

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 65 | మార్చి 24 మంగళవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| Nizamabad | Vol: 03 | Vol: 65 | March 24 Tuesday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |

## కేబినేట్ భేటీ

● గిగ్‌వర్కర్ల బిల్లు యోచన ● పదిఅంశాలపై సుదీర్ఘ చర్చ



**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సాయంత్రం జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, సామాజిక భద్రతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాల్సిన దాదాపు పది ముఖ్యమైన అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి, పలు బిల్లులకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా రాష్ట్రంలోని సుమారు 3 నుంచి 4 లక్షల మంది గిగ్ వర్కర్ల ప్రయోజనాల కోసం 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల బిల్లు'ను తీసుకురావాలని నిర్ణయించారు. ఈ బిల్లు ద్వారా డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు వంటి గిగ్ కార్మికులకు సామాజిక భద్రతతో పాటు సంక్షేమ పథకాలు అందనున్నాయి. వీటితో పాటు విద్వేషపూరిత ప్రసంగాలు, నేరాల నిరోధక బిల్లు, అలాగే న్యాయవాదుల రక్షణ కోసం 'తెలంగాణ

➤ మిగతా 2వ పేజిలో..

## అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం

హైదరాబాద్ నగరాభివృద్ధిపై కీలక ప్రకటనలు సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనమండలి వేదికగా హైదరాబాద్ నగరాభివృద్ధిపై కీలక ప్రకటనలు చేశారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి అద్భుత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం 'క్యూర్, ప్యూర్, రేర్' అనే వినూత్న నమూనాను అమలు చేస్తోందని ఆయన వెల్లడించారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు, అండర్ పాస్‌ల నిర్మాణం చేపడుతున్నామని, జూన్ లేదా జూలై నాటికి వీటిని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా సుమారు రూ. 24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ చేపట్టనున్నట్లు, అలాగే కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రోను రూ. 15 వేల కోట్లతో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నగరం ఢిల్లీ లాంటి కాలుష్య కాసారంగా మారకుండా ఉండేందుకు హిల్ట్ పాలసీని తీసుకొచ్చామని, ఇందులో భాగంగా ఓఆర్‌ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను



నగరం వెలుపలకు తరలిస్తామని ప్రకటించారు. మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా స్పందిస్తూ, ఇది కేవలం నగర సుందరీకరణే కాదని, కాలుష్య నివారణకు అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. మూసీ కాలుష్యం వల్ల నల్గొండ జిల్లా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌నే తాము కొనసాగిస్తున్నామని, బాధితులకు

➤ మిగతా 2వ పేజిలో..

## ఎన్నికల ప్రచారంలో పార్టీలకు ఊరట

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

భారత ఎన్నికల సంఘం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలకు ఊరటనిచ్చే కీలక నిర్ణయం తీసుకుంది. అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం కోసం జాతీయ మరియు రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పార్టీలకు దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలలో ఉచిత ప్రసార సమయాన్ని కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 39ఏ ప్రకారం ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్న ఈసీఐ, ఇందుకోసం ప్రత్యేకంగా ఐటీ ప్లాట్‌ఫామ్ ద్వారా డిజిటల్ టైమ్ వోచర్లను జారీ చేయనుంది. అభ్యర్థుల తుది జాబితా విడుదలైనప్పటి నుండి పోలింగ్‌కు రెండు రోజుల ముందు వరకు ఈ ప్రసార విండో అందుబాటులో ఉంటుంది. పారదర్శకత కోసం రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంతాల స్థాయిలో డ్రా నిర్వహించి బ్రాడ్‌కాస్ట్ స్లాట్లను ఖరారు చేస్తారు. ప్రతి గుర్తింపు పొందిన పార్టీకి ప్రాథమికంగా 45 నిమిషాల ఉచిత సమయం లభిస్తుంది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా

➤ మిగతా 2వ పేజిలో..

## మెడికల్ సీట్ల గడువు పొడగింపు

**పిటిషన్‌ను సుప్రీం విచారించిన సుప్రీం**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

తెలుగు రాష్ట్రాల్లోని మెడికల్ పీజీ సీట్ల భర్తీ ప్రక్రియపై సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న పీజీ మెడికల్ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ గడువును పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో

➤ మిగతా 2వ పేజిలో..

## తగ్గిన బంగారం, క్రూడాయిల్ ధరలు

### యుద్ధ సడలింపుతో ఆశాజనకం



**ముంబాయి జనసంఘర్షణ**

అంతర్జాతీయ రాజకీయ యవనికపై చోటుచేసుకున్న అనూహ్య పరిణామాలు ప్రపంచ మార్కెట్లపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

➤ మిగతా 2వ పేజిలో..

## యుద్ధ వాతావరణం అత్యంత ఆందోళనకరంగా ఉంది

### లోక్‌సభలో ప్రధాని మోడీ వివరణ

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభ వేదికగా కీలక ప్రసంగం చేశారు. అక్కడ మూడు వారాలుగా కొనసాగుతున్న యుద్ధ వాతావరణం అత్యంత ఆందోళనకరంగా ఉందని, ఇది భారతదేశానికి అనేక సవాళ్లను విసురుతోందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా భారత ఇంధన అవసరాలను తీర్చడంలో పశ్చిమాసియా దేశాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఈ నేపథ్యంలో యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై పడే ప్రభావాన్ని ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని వివరించారు. గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న కోటి మందికి పైగా భారతీయుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి రక్షణ కోసం 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌లు, హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే యుద్ధ ప్రభావిత ప్రాంతాల నుంచి దాదాపు 3.75 లక్షల మంది భారతీయులు, వెయ్యి మంది విద్యార్థులు సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారని ప్రధాని తెలిపారు. దేశీయంగా ఇంధన భద్రత విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని మోదీ భరోసా ఇచ్చారు. గతంలో 27 దేశాల నుంచి మాత్రమే ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవారమని, ఇప్పుడు ఆ సంఖ్యను 41 దేశాలకు పెంచి సరఫరా



మార్గాలను విస్తృతం చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని, వీటిని మరింత పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. హోర్ముజ్ జలసంధి గుండా వాణిజ్య నౌకల రాకపోకలను గమనిస్తున్నామని, చమురు సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా అంతర్జాతీయ స్థాయిలో చర్చలు జరుపుతున్నామని వివరించారు. అలాగే రైల్వేల విద్యుదీకరణ, ఇంధనంలో ఇథనాల్ కలపడం వంటి చర్యల వల్ల భారీగా ముడి చమురు దిగుమతులు తగ్గాయని,

➤ మిగతా 2వ పేజిలో..

# అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం

**మొదటిపేజీ తరువాయి..** మెరుగైన పునరావాసం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపు విషయంలో కఠినంగా ఉంటామని చెబుతూనే, చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. బేగంపేట ఎయిర్‌పోర్టు మీదుగా అండర్‌పాస్ నిర్మాణం వంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నామని, సిగ్నళ్ల వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. హైదరాబాద్‌ను అన్ని వైపులా విస్తరించడమే లక్ష్యంగా షామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నామని, ఇందుకోసం రక్షణ శాఖ భూములను కూడా తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు. 30 వేల ఎకరాల్లో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణం చేపడుతున్నామని, ఆదాయ మార్గాలు పెరిగి కార్ల సంఖ్య పెరిగిన నేపథ్యంలో మెట్రో, ఎంఎంటీఎస్ కనెక్టివిటీని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. తమది కేవలం గుడ్ గవర్నెన్స్ మాత్రమే కాదు, ఆధునిక సాంకేతికతతో కూడిన 'స్మార్ట్ గవర్నెన్స్' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించకుండా ప్రతిపక్షాలు మంచి సూచనలు ఇస్తే స్వీకరిస్తామని, అందరం కలిసి హైదరాబాద్ భవిష్యత్తును మార్చాలని ఆయన పిలుపునిచ్చారు.

# కేబినేట్ భేటీ

**మొదటిపేజీ తరువాయి..** అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు'కు కూడా మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. మౌలిక సదుపాయాల రంగంలో భాగంగా హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ఎల్అండ్‌టీ సంస్థ నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన లావాదేవీల బాధ్యతను హెచ్ఎంఆర్ఎల్ (నవీ=ా)కు అప్పగించారు. సామాజికాంశాలపై చర్చిస్తూ, కులగణనపై జస్టిస్ సుదర్శన్ రెడ్డి కమిటీ సమర్పించిన నివేదికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నివేదికను లోతుగా పరిశీలించేందుకు ఒక కేబినెట్ సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. మరో కీలక నిర్ణయంగా, విద్యా సంస్థల్లో వివక్షను అరికట్టే లక్ష్యంతో తీసుకురానున్న 'రోహిత్ వేముల చట్టం' విధివిధానాల రూపకల్పన కోసం ప్రత్యేకంగా ఒక సబ్ కమిటీని నియమించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో మంత్రులు దామోదర రాజనరసింహ, శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉంటారు. రాష్ట్రంలో పాలనను మరింత పారదర్శకం చేస్తూ, అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసేలా ఈ కేబినెట్ భేటీ నిర్ణయాలు ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# ఎన్నికల ప్రచారంలో పార్టీలకు ఊరట

**మొదటిపేజీ తరువాయి..** పార్టీలు కనబరిచిన ప్రతిభ ఆధారంగా అదనపు సమయాన్ని కూడా కేటాయించే అవకాశం ఉంది. రాజకీయ పార్టీలు తమ ప్రసారాలకు సంబంధించిన రికార్డింగ్‌లు, ట్రాన్స్‌క్రిప్టులను సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ముందే సమర్పించాల్సి ఉంటుంది. కేవలం ఏకపక్ష ప్రసారాలే కాకుండా, వివిధ పార్టీల ప్రతినిధులతో ప్యానల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా ప్రసార భారతి నిర్వహించనుంది. ఈ డిజిటల్ చొరవ ద్వారా అన్ని పార్టీలకు సమాన అవకాశాలు లభిస్తాయని, తద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని ఎన్నికల సంఘం భావిస్తోంది.
ప్రస్తుత ఎన్నికల షెడ్యూల్ ప్రకారం కేరళ, అస్సాం, పుదుచ్చేరిలలో ఏప్రిల్ 9న ఒకే దశలో పోలింగ్ జరగనుండగా, తమిళనాడులో ఏప్రిల్ 23న ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం ఏప్రిల్ 23 మరియు 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. అన్ని రాష్ట్రాల ఫలితాలు మే 4న వెలువడనున్నాయి. ఈ లోపు రాజకీయ పార్టీలు తమ విధానాలను, మేనిఫెస్టోలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు ఈ ఉచిత డిజిటల్ ప్రసార వేదిక ఎంతగానో దోహదపడనుంది.

# యుద్ధ వాతావరణం అత్యంత ఆందోళనకరంగా ఉంది

**మొదటిపేజీ తరువాయి..** ఇది దేశానికి మేలు చేస్తోందని ప్రధాని గుర్తు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉన్నప్పటికీ, భారతదేశంపై దాని ప్రభావం పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ప్రధాని దీమా వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు డీజిల్, ఎరువుల కొరత రాకుండా చూస్తామని, విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. యుద్ధం వల్ల అంతర్జాతీయ వాణిజ్యం దెబ్బతింటున్న తరుణంలో, గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ అంతా ఏకతాటిపై నిలిచి దేశ ప్రయోజనాల కోసం గళం విప్పాలని కోరారు. చర్చలు, దౌత్యం ద్వారానే ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్నామని, ఆ దిశగా ప్రపంచ దేశాధినేతలతో సంప్రదింపులు జరుపుతున్నామని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# తగ్గిన బంగారం, క్రూడాయిల్ ధరలు

**మొదటిపేజీ తరువాయి..** ఇరాన్‌పై దాడులను ఐదు రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు (కాల్పుల విరమణ) ప్రకటించడంతో యుద్ధ భయాలు సడలి, చమురు ధరలు భారీగా పతనమయ్యాయి. అంతకుముందు హార్మూజ్ జలసంధిని మూసివేస్తామన్న ఇరాన్ హెచ్చరికలతో భగ్గుమన్న క్రూడాయిల్ ధరలు, ట్రంప్ ప్రకటనతో ఒక్కసారిగా దిగివచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 13 శాతం మేర క్షీణించి 96 డాలర్ల స్థాయికి చేరుకోగా, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ కూడా 85 డాలర్ల వద్దకు పడిపోయింది. ఈ పరిణామం ప్రపంచ దేశాలకు ముఖ్యంగా భారత్ వంటి చమురు దిగుమతి దేశాలకు పెద్ద ఊరటనిచ్చే అంశం.
మరోవైపు, ఉదయం భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు ట్రంప్ ప్రకటన తర్వాత మళ్లీ పుంజుకున్నాయి. డాలర్ బలోపేతం కావడం, ద్రవ్యోల్బణ భయాల మధ్య స్పాట్ గోల్డ్ ధర ఒక దశలో 4099 డాలర్లకు పడిపోయినప్పటికీ, రాత్రి సమయానికి తిరిగి 4474 డాలర్లకు చేరుకుంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ ఇదే ధోరణి కనిపించింది. ఉదయం 10 గ్రాముల బంగారం ధర రూ.1.36 లక్షల వరకు పలకగా, రాత్రికి అది రూ.1.46 లక్షలకు చేరింది. వెండి ధర కూడా కిలోకు రూ.2.10 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు పెరగడం గమనార్హం. యుద్ధ వాతావరణంలో అనిశ్చితి నెలకొన్నప్పుడు సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడి వైపు మదుపర్లు మొగ్గు చూపడమే ఇందుకు ప్రధాన కారణం.

## మెడికల్ సీట్ల గడువు పొడగింపు

**మొదటిపేజీ తరువాయి..** ట్రంప్ చేసిన ఈ కీలక ప్రకటన భారత స్టాక్ మార్కెట్లు ముగిసిన తర్వాత వెలువడటంతో సోమవారం నాటి నష్టాల నుంచి మార్కెట్లు కోలుకోలేకపోయాయి. అయితే, గిఫ్ట్ నిఫ్టీ (+అట్ చీఅట్ఎ) ప్రస్తుతం 900 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడవుతుండటం మార్కెట్ విశ్లేషకుల్లో ఆశాభావాన్ని నింపుతోంది. మంగళవారం భారత మార్కెట్లు భారీ లాభాలతో ప్రారంభమయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పూర్తిగా సడలితే తప్ప మార్కెట్లలో స్థిరత్వం రాదని, ప్రస్తుతానికి ఈ ఐదు రోజుల కాల్పుల విరమణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుందని భావిస్తున్నారు.
కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఫిబ్రవరి 28తో కౌన్సెలింగ్ గడువు ముగిసినప్పటికీ, రెండు రాష్ట్రాల్లో కలిపి వందలాది సీట్లు భర్తీ కాలేదని కాలేజీ యాజమాన్యాలు కోర్టు దృష్టికి తీసుకెళ్లాయి. ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఇందులో ఏపీకి సంబంధించి 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని న్యాయవాదులు వివరించారు. అర్హులైన విద్యార్థులు కోర్సుల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం అభిప్రాయపడింది.
కౌన్సెలింగ్ గడువు పెంచాలని జాతీయ మెడికల్ కమిషన్ (చీవీజ)కు ముందే విన్నవించినా ఎలాంటి స్పందన రాలేదని యాజమాన్యాల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు, కౌన్సెలింగ్ పొడిగింపునకు అనుమతి ఇవ్వకపోవడానికి గల కారణాలను వివరించాలని మెడికల్ కమిషన్‌ను ఆదేశించింది. సీట్ల భర్తీ ప్రక్రియలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని సూచిస్తూ, ఈ వ్యవహారంపై తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. కోర్టు నిర్ణయం వెలువడితే రెండు రాష్ట్రాల్లోని మెడికల్ పీజీ ఆశావహులకు పెద్ద ఊరట లభించే అవకాశం ఉంది.

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

### క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్

**హైదరాబాద్, మార్చి23 :** క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టా÷-గ్గ్÷ట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷-గ్గ్÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్గ్÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె÷-లలెర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రోడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

### రైతుబంధును 15 వేలు అని,12వేలకు కుదింపు

### బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?

### బడ్జెట్‌పై చర్చలె బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, మార్చి23 :** గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ' మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా
ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌లలో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు.
జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారని, ఈసారి బ్జడెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాదికల్లా రూ.12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయాన్ని రూ.46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని, ఊరూరుకు బార్లు ఓపెన్ చేస్తారా..? అని నిలదీశారు. దాంతో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో రూ.12 వేల కోట్లుగా ఎక్సైజ్ ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.36 వేల కోట్లు పెంచిందని అన్నారు. జూపల్లి కలుగజేసుకోవడంపై హరీష్‌రావు అసహనం వ్యక్తంచేశారు. తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కగారు సమాధానం చెప్పాలని అన్నారు. తాను బ్జడెట్‌పై ప్రశ్నలు అడుగుతున్నానని, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన స్జబెక్టుపై కాదని చెప్పారు. ఈ సందర్భంగా తలసాని జోక్యం చేసుకుని ప్రభుత్వ తీరును విమర్శించారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వ్యవహారం

### ఆర్థిక కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం

### తక్షణం కోర్టు ముందుకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మార్చి23 :** రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఏడాదిగా బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో ఆర్థిక కార్యదర్శి పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈరోజు అర్ధరాత్రి వరకైనా కోర్టులోనే ఉంటాము.. . ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాల్సిందేనంటూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను దిక్కరించిన ఆర్థిక కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సోమవారం వారి పిటిషన్‌కు విచారణకు వచ్చింది. ఈ పిటిషన్ విచారిస్తూ సోమవారం కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆర్థిక కార్యదర్శికి ఆదేశించినప్పటికీ, కోర్టుకు రాకపోవడంతో న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు.అసెంబ్లీ సమావేశాల కారణంగా కోర్టుకు హాజరు కాలేకపోయారని ప్రభుత్వం తరపు న్యాయవాది సమాధానమిచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని ముందే తెలుసు కదా. రాలేనని ముందే చెప్తే మినహాయింపు ఇచ్చేవాళ్ళం. కానీ ఈరోజు ఎంత రాత్రయినా ఆర్థిక కార్యదర్శి కోర్టులో హాజరు కావాల్సిందేనని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

## పెన్షనర్లను వేధిస్తున్న ప్రభుత్వం

### వారి బకాయల చెల్లింపులో నిర్లక్ష్యం

### అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ సభ్యుల వాకౌట్

**హైదరాబాద్,మార్చి23** ప్రభుత్వ ఉద్యోగలు జీతభత్యాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా సభ నుంచి వెళ్లిపోయారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడంలో అలసత్వం వహించడం, పీఆర్సీ డీఏ విషయంలో సీపీఎస్ విషయంలో, ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి సభ నుండి వాకౌట్ చేశారు.

# శనిగల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

రాజంపేట :మార్చ్23 (జనసంఘర్షణ)




రైతులు ప్రభుత్వం కేటాయించినటువంటి శనిగల కొనుగోలు కేంద్రాలలోని తమ విక్రయాలు జరపాలని జిల్లా మార్క్ ఫెడ్ డిఎం శశిధర్ రెడ్డి తెలిపారు. సోమవారం రాజంపేట మండలంలోని ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 12 శనిగల కొనుగోలు కేంద్రాలు విక్రయాలకు ప్రభుత్వం అనుమతించిందని ఇప్పటివరకు ఐదు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వ ఆదేశానుసారం జాప్యం లేకుండా రైతుల నుండి నేరుగా శనిగలు కొనుగోలు చేస్తామని అన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 38,359 ఎకరాలలో శనిగ సాగు చేయడం జరిగిందని తమ నివేదిక ప్రకారం 30,687 మెట్రిక్ టన్నుల శనిగలు కొనుగోలు చేస్తామని అంచనా వేస్తున్నామని తెలిపారు. రేపటి నుండి అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని ప్రభుత్వం కనీస మద్దతు ధర 5,875/- రూపాయలు క్వింటాల్‌కు ఉందని ఎకరాకు 7 క్వింటాళ్ల 50 కిలోలు చొప్పున విక్రయాలు జరుపుతున్నామని అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 13న ప్రభుత్వం నుండి తమకు ఆదేశాలు రావడం జరిగిందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చెస్తామన్నారు. కేంద్ర ద్వారా ఎన్సిసి నుండి కొనుగోలు జరుపుతున్నామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారం రోజుల్లో రైతుల ఖాతాలలో నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని వివరించారు. మొక్కజొన్న పంట కొనుగోలు జరిపిన తర్వాత డబ్బులు ఆలస్యంగా పడడం పట్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని మన తెలంగాణ ప్రశ్నించగా అలా జరగదని మొక్కజొన్న పంట విషయంలో ప్రభుత్వ జాప్యం కారణంగా డబ్బులు రైతుల ఖాతాలలో జమ కాలేదని అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా ఇప్పుడు నేరుగా రైతు ఖాతాలలో వారం రోజుల్లో జమ చేస్తామని అన్నారు. ఈనెల 6న మక్కల విక్రయాల డబ్బులు రైతులకు జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంగ్యా నాయక్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ విక్రాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ తుల రవి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి అఖిల, సహకార సంఘం సీఈఓ ఏకే సాయిలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చౌదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా హెల్త్ క్యాంప్ ప్రారంభం

❑ **ప్రజలకు ఉచిత వైద్య సేవలు**

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు ప్రతినిధి :(జన సంఘర్షణ )





బయ్యారం మేజర్ గ్రామపంచాయితీ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్‌ను సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి క్యాంప్‌ను ప్రారంభించిన ఆయన, గ్రామ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ప్రాధాన్య అంశమని తెలిపారు. ఈ హెల్త్ క్యాంప్ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేయబడింది. బయ్యారం గ్రామంతో పాటు మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ క్యాంప్‌లో వివిధ వ్యాధులకు సంబంధించిన ఆరు విభాగాల నిపుణ వైద్యులు సేవలు అందించారు. పరీక్షల అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య సేవలు సులభంగా అందుబాటులోకి రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్, ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా, రంజిత్, మండల వైద్య అధికారి డా. విజయ్ కుమార్, ఫార్మాసిస్ట్‌లు రామనర్సయ్య, జయరామ్, మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ అడ్వైజర్ గుగులోత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మహిళ ప్రధాన కార్యదర్శి మండా రేణుక, ఆకునూరు సూర్యనారాయణ, కంకటి నారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సభ్యురాలు బకాయి రుణాలు చెల్లించాలి

రాజంపేట :మార్చ్ 23 (జనసంఘర్షణ)



మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించాలని మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ రాజంపేట సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ అన్నారు. సోమవారం మహిళా సంఘంలో తీసుకున్న మొండి బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ రాజంపేట మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ తో పాటు నినాదాలు చేస్తూ మండల సమైక్య కార్యాలయం నుండి ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, ఐలమ్మ విగ్రహం కూడా బస్టాండు తదితర ప్రాంతాల మీదుగా మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు వెంటనే చెల్లించాలని రాజంపేట ప్రధాన చౌరస్తాలో సర్కిల్ గా ఏర్పడి ప్లే కార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఏపీఎం, సర్పంచ్ మాట్లాడుతూ తక్కువ వడ్డీకి రుణాలు పొందాలని వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం కల్పిస్తున్నందున మహిళలు వారి యొక్క అవసరాలను సంఘాల ద్వారా తీర్చుకోవాలని మహిళా సంఘాలు రుణాలు మార్చి ఆర్థిక సంవత్సరం ఉన్నందున ప్రతి సభ్యురాలు బకాయి రుణాలు చెల్లించాలని లేనిచో రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తక్కువ వడ్డీకి రుణాలు మహిళా సమైక్యల ద్వారా అందించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు మండల సమైక్య కార్యాలయంలో మండల మహిళా సమైక్య కార్యవర్గం సమావేశమై సంఘాలు రాజంపేట మండలంలో చాలావరకు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని మండల సమైక్య సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, రాజంపేట సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఏటీఎం రాజారెడ్డి, మండల సమైక్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి, కార్యదర్శి లత, కోశాధికారి లావణ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, సీసీ సాయిలు, గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహిళా సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

❑ **భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా యస్‌కెయం కన్వీనర్ ల పిలుపు**

హైదరాబాద్ సిటిబ్యూరో /మార్చ్ 23(జనసంఘర్షణ )




భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు అమరవీరుల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేక దినంగా పోరాడుదామని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్, పశ్యపద్మ, బి రాము, మామిడాల బిక్షపతి, జక్కుల వెంకటయ్య లు పిలుపునిచ్చారు. ఈరోజు హిమాయత్ నగర్(హైదరాబాద్ )లో జరిగిన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపాలని, అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని, 4 కార్మిక చట్టాలను, ఇతర కార్పొరేట్ అనుకూల చట్టాలు, విధానాలను తిరస్కరించాలని డిమాండ్ చేశారు. ఇరాన్‌పై యుద్ధం అనైతికమైనది, చట్టవిరుద్ధమైనది. డోనాల్డ్ ట్రంప్, బెంజమిన్ నెతన్యాహులను యుద్ధ నేరస్థులుగా ప్రకటించి, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించినందుకు, సార్వభౌమ దేశమైన ఇరాన్‌పై దాడి చేసినందుకు వారిపై విచారణ జరిగేలా చూడాలని కోరారు. బ్రిక్స్ కూటమికి భారతదేశం అధ్యక్షత వహిస్తున్నప్పటికీ, గాజా/పాలస్తీనా, వెనిజులా, ఇరాన్‌లలో జరుగుతున్న మారణహోమం వంటి పలు పరిణామాలపై మోదీ ప్రభుత్వం మౌనం వహించింది. అదే సమయంలో, మిగతా సభ్య దేశాలన్నీ ఈ సమస్యలన్నిటిపై అమెరికా-ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా గట్టి వైఖరిని తీసుకున్నాయి. ఈ అమెరికా అనుకూల సామ్రాజ్యవాద విధానం భారతదేశాన్ని ఇతర ప్రపంచ దేశాల మధ్య ఏకాకిని చేసింది. రైతులు, కార్మికులు, దేశీయ పరిశ్రమల కీలక ప్రయోజనాలను ప్రభావితం చేసే అసమాన వాణిజ్య ఒప్పందాన్ని అమెరికాతో మోదీ ప్రభుత్వం అంగీకరించడంలో, జాతీయ సార్వభౌమత్వం, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి పరిమితం కావడానికి సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో, అమెరికా అనుకూల విధానానికి, అమెరికా వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ బెదిరింపు వ్యూహాలకు గురైన భారత ప్రజల ప్రయోజనాలను వదులుకోవడానికి మధ్య ఉన్న సంబంధాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు.అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ ప్రభుత్వం లొంగిపోవడానికి, ఇరాన్‌పై యుద్ధానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని రైతులు, మేధావులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యస్‌కెయం నాయకులు మూడ్ శోభన్, జ్వాలా వెంకటేశ్వర్లు, హాజీ మలంగ్, కాశీం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో వేగం పెంచాలి..

బీర్కూర్ :మార్చ్ 23 (జనసంఘర్షణ)



గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో లబ్ధిదారులు వేగం పెంచాలని బరంగ్ ఏడ్గి గ్రామ పంచాయతీ కార్యదర్శి గురునాథ్ అన్నారు. మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన నాచుపల్లి పోషవ్వకు సంబందించిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ద్వారా 45 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 6 ఇండ్లు రద్దయ్యాయని అన్నారు. మిగిలిన 39 ఇండ్లలో 32 ఇండ్లకు మార్కింగ్ ఇవ్వడం జరిగిందని అందులో 19 ఇండ్లు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. 3 ఇండ్లు పూర్తి అయ్యి గృహప్రవేశం జరిగినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోండ్ల శ్రీనివాస్, బోయి లాలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోండ్ల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదేపురం గంగారాం, కుమ్మరి గంగారాం, మేత్రి నాగుగొండ, ఇందూర్ గజేందర్, బోయి సాయిలు, సందుల రవి, చైనాపురం కామప్ప, సిద్దంశెట్టి శివరాజ్, గూడెం సాయిబాబు, నీరడి రాములు, నాచుపల్లి సాయిలు, క్యాదని లక్షప్ప, బస్వంత్, నాచుపల్లి సంజీవ్, వడ్ల లక్ష్మన్, హట్కారి దత్తు, గోండ్ల గంగారాం, నాచుపల్లి భూమయ్య, హట్కారి యాదవ్ రావు, కుర్మ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలి

❑ **లింగాల వద్ద రైతుల రాస్తారో**

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ )



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు పనులను తక్షణమే పూర్తి చేసి, నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కామేపల్లి మండలం లింగాల వద్ద రైతులు రాస్తారో నిర్వహించారు. ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు పేరుతో కాలువల నిర్మాణం కోసం రైతుల నుంచి భూములు సేకరిస్తామని చెప్పి, సర్వే నిర్వహించి భూమి రికార్డుల నుంచి తొలగించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కామేపల్లి మండలంలో సుమారు 150 మంది రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా రైతుబంధు, రుణమాఫీ లాంటి పథకాలు అందకుండా, సొసైటీల ద్వారా ఎరువులు, విత్తనాలు కూడా పొందలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. దీంతో జీవనోపాధి దెబ్బతిన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి, సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి స్థాయి డీపీఆర్ సిద్ధం చేసి, బడ్జెట్ సమావేశాల్లోనే రూ.5000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే భూములు కోల్పోయిన రైతులకు తగిన పరిహారం, పునరావాసం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, నాయకులు నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, వీరన్న, రమేష్, రమణ, షరీఫ్, శిరీష, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ సతీమణిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

❑ **త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**


ఖమ్మం సింగరేణి ప్రతినిధి :(జన సంఘర్షణ)



మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన సింగరేణి మండల మాజీ జడ్పీటీసీ వాంకుడొత్ జగన్ నాయక్ సతీమణిని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సోమవారం పరామర్శించారు. ఇటీవల మోకాళ్ల శస్త్రచికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ..శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి ఎంతో ముఖ్యమని, వైద్యులు సూచించిన మందులు మరియు సూచనలను కచ్చితంగా పాటిస్తే త్వరగా కోలుకుంటారని తెలిపారు. ఆమె ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఏవైనా అవసరాలు ఉన్నా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే అక్కడికి వచ్చిన స్థానిక నాయకులు, గ్రామ ప్రజలతో కొద్దిసేపు మాట్లాడిన ఆయన, ప్రాంతీయ సమస్యలపై కూడా చర్చించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమం స్థానికంగా ఆదరణ పొందింది. నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యేకు స్వాగతం పలికి, ఆయన చేసిన పరామర్శను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు వాంకుడొత్ నరేష్, భూక్య రాంకిషోర్, బాణోత్ రాజేష్, బాణోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శనగ కొనుగోలు కేంద్రాన్ని ఎంమ్‌సి బోధన్ చైర్మన్ చీల శంకర్

బోధన్: మార్చి 23 జన సంఘర్షణ



సాలుర మండలంలో హున్సా సహకార సంఘం వద్ద టీజీ మార్క్‌ఫెడ్, ఎన్‌సిసిఎఫ్ వారి ఆధ్వర్యంలో శనగ కొనుగోలు కేంద్రాన్ని ఎఎమ్‌సి బోధన్ చైర్మన్ చీల శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హున్సా సర్పంచ్ మర్కల్ శివకుమార్, ఖాజాపూర్ సర్పంచ్ చింతం నాగయ్య, మందర్న సర్పంచ్ రావుబా సావిత్రి గంగాధర్, ఎఎమ్‌సి వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు బి.రవి మండల నాయకులు చిద్రపు అశోక్, వినోద్ రావు, నరేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర రూ .5875 పొందాలని సంఘ కార్యదర్శి హన్మంత్ రావు తెలిపారు.

# నిర్లక్ష్యానికి తావిస్తే సస్పెన్షన్ కాదు...మరింత కఠిన చర్యలు

- అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టీకరణ

నిజామాబాద్, మార్చి 23 . (జన సంఘర్షణ )

విధి నిర్వహణలో ఎవరైనా కావాలని నిర్లక్ష్యానికి తావిస్తే, కేవలం సస్పెన్షన్ తోనే సరిపెట్టకుండా బాధ్యులైన వారిపై మరింత కఠిన చర్యలు చేపడతామని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇటీవల పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఎస్జీటీ ఉపాధ్యాయుడు వ్యవహరించిన తీరును కలెక్టర్ ప్రస్తావిస్తూ, పైవిధంగా హెచ్చరికలు చేశారు. ఎంతో బాధ్యతాయుతమైన విధుల్లో కొనసాగుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం వాటిల్లే విధంగా వ్యవహరించడం శోచనీయమని అన్నారు. ఈ తరహా నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, నిర్లక్ష్యానికి తావిచ్చే వారిపై తప్పనిసరిగా కఠినమైన చర్యలు ఉంటాయని కరాఖండీగా తేల్చి చెప్పారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎక్కడ కూడా ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పక్కాగా వ్యవహరించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ తో పాటు సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసిల్దార్లు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి సిబ్బంది ఎవరూ సెల్ ఫోన్లు తీసుకెళ్ళకుండా గట్టి పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. ఇదిలాఉండగా, ప్రస్తుత వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆర్.డబ్ల్యు,ఎస్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ప్రతి నివాస ప్రాంతానికి ప్రజల అవసరాలకు సరిపడా శుద్ధి జలాలు సరఫరా అయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎం.పీ.ఓలు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. అవసరమైన చోట చిన్న చిన్న మరమ్మతులను వెంటనే చేపట్టాలని, పైప్ లైన్ లీకేజీలు వంటి వాటిని యుద్ధప్రాతిపదికన నివారించాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో కుళాయి కనెక్షన్లు ఉండాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా తీరుతెన్నులపై మండల స్పెషల్ ఆఫీసర్లు నిశిత పరిశీలన జరపాలని, ముఖ్యంగా ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం తాగునీటి సరఫరాను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించేలా చొరవ చూపాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకునేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



- నిబంధనల అమలుపై నిశిత పరిశీలన
- కాపీయింగ్ కు ఆస్కారం ఉండకూడదని ఆదేశం

నిజామాబాద్, మార్చి 23 . ( జన సంఘర్షణ )

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని మానిక్ భవన్ పాఠశాలతో పాటు నలంద హైస్కూల్ ఎగ్జామ్ సెంటర్లను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? అని ఆరా తీశారు. తప్పనిసరిగా సి.సి కెమెరా రికార్డింగ్ నడుమ ప్రశ్న పత్రాల బండిల్ సీళ్ళు తెరవాలని సూచించారు. ఈ మేరకు నిబంధనలు పాటించారా లేదా అని సి.సి ఫుటేజీల పరిశీలన ద్వారా నిర్ధారణ చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఆరోగ్య కార్యకర్త అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. ఎగ్జామ్ హాల్లోకి సిబ్బంది ఎవరైనా సెల్ ఫోన్లతో వచ్చారా అని కలెక్టర్ నిశిత పరిశీలన చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్ కు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలు ముగిసేంత వరకు అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రశ్న పత్రాలను తప్పనిసరిగా తగిన పోలీసు బందోబస్తు మధ్య కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు జె.శంకర్, టి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర సలహాదారులుగా నిజామాబాద్ జిల్లా పట్టణ వాస్తవ్యులు అందేలా భవాని లక్ష్మి...

నిజామాబాద్. మార్చి 23. ( జన సంఘర్షణ )


ఈరోజు నిజాంబాద్ పట్టణంలోని ప్రెస్క్లబ్లో సమాచార హక్కు చట్టం 2005 పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం మాజీ ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా నిజాంబాద్ పట్టణ వాస్తవ వివరాలు అందేలా భవాని లక్ష్మి రెడ్డిని తెలంగాణ రాష్ట్ర సలహాదారులుగా నియమించినందుకు గాను నిజాంబాద్ ప్రెస్క్లబ్లో సన్మాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ సలీం మాట్లాడుతూ అన్నారు. అలాగే ప్రజలు తమకు కావాల్సిన సమాచారాన్ని సంబంధిత శాఖల ద్వారా దరఖాస్తు చేసుకున్నచో 30 రోజులలో సంబంధిత అధికారులు పూర్తి సమాచారాన్ని అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఒకవేళ ఏ అధికారి అయిన సమాచారాన్ని ఇవ్వడానికి తిరస్కరించినచో సెక్షన్ 18(1)ప్రకారంగా రాష్ట్ర సమాచార కమిషన్కు ఫిర్యాదు చేసినచో ప్రతిరోజు రూపాయలు 250/- రూపాయలు చొప్పున 25 వేల వరకు జరిమానా విధించే అధికారం రాష్ట్ర సమాచార కమిషన్ ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే నూతనంగా నియమితులైన రాష్ట్ర సలహాదారులు అందేలా భవాని లక్ష్మీ రెడ్డిని మొమెంటు పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది.




ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతు రమణారెడ్డి, న్యాయవాది ఈక శ్రీనివాస్ రావు, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కాంతపు గంగాధర్, నిజామాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు సునీత,న్యాయ విభాగ కార్యదర్శి శ్యామల, శ్రీనివాసరావు,, ప్రతినిధులు ప్రభుదాస్, శ్రీనివాస్ రాజేశ్వర్, తెలంగాణ రాష్ట్ర దండోరా మహిళా అధ్యక్షురాలు రోజా రాణి, ప్రతినిధులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ కుమార్ మహిళా ప్రతినిధులు గంగా నర్సవ్వ తోట, స్వరాజ్యలక్ష్మి, మొహమ్మద్ ముసవీర్, వంశీ రూప, భూమా, తదితరులు పాల్గొన్నారు

# నవిపేట్ మండలంలోని సుభాష్ నగర్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

బోధన్: మార్చి 23 జన సంఘర్షణ



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ఇందిరమ్మ ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ సలహాదారుడు సహకారంతో నవీపేట్ మండల కేంద్రంలో గల సుభాష్ నగర్ కాలనీ నందు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు సాయి రెడ్డి , మాజీ ఎంపీపీ రాజేంద్ర కుమార్ గౌడ్, వార్డ్ మెంబర్ రాహుల్, బుడ్డ సంజీవరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కస్తూరి సుజాత, నేరేడు బుజ్జి, వసంత్ కుమార్, ఇందిరమ్మ ఇంటి యజమాని దిగంబర్ పాల్గొన్నారు.

# నీటిని పొదుపుగా వాడితేనే మానవుడి భవిష్యత్తు

- జల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ర్యాలీ..

రామారెడ్డి:మార్చ్ 23 (జనసంఘర్షణ)

నీటిని పొదుపుగా వాడితేనే మానవుడి మనుగడ భవిష్యత్తులో కొనసాగుతుందని హెచ్ ఎం కృష్ణ మోహన రావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అన్నారం గ్రామంలో ప్రపంచ జల దినోత్సవం సందర్బంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా విద్యార్థులచే అవగాహన ర్యాలీ తీశారు. నీటిని పొదుపు చేయాలని లేకపోతే భవిష్యత్తులో మనుషులకు ఇబ్బంది తప్పదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇబ్బంది ఉండకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటిని వాడాలని సూచించారు.భూగర్భ జలాలు పెరిగేలా ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. విద్యార్థులు మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ ముట్టడి సందర్భంగా గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ హౌస్ అరెస్టు....

హైదరాబాద్ సిటిబ్యూరో /మార్చ్ 23(జనసంఘర్షణ )



అవినీతి, అరాచక పాలన, కమీషన్ల రాజకీయాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలను భ్రష్టు పట్టించిన ఖాన్ గ్రెస్ (కాంగ్రెస్) పార్టీ విధానాలను ఖండిస్తూ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచెందర్ రావు ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమర్ ని, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ను సోమవారం ఉదయం వారి నివాసం వద్ద ముషీరాబాద్ పోలీసు అధికారులు అక్రమంగా హౌస్ అరెస్టు చేశారు. అవినీతి ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ, ప్రజల సంక్షేమం కొరకు చేపట్టిన ఉద్యమాలను అణచివేసే ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచే వరకు బిజెపి న్యాయపోరాటం ఆగదని మాజీ కార్పొరేటర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిన భూటకపు వాగ్దానాలపై ఇక ముందు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అసెంబ్లీ, మినిస్టర్ క్వార్టర్స్ తో పాటు గాంధీభవన్ను సైతం ముట్టడిస్తామని ఎ.వినయ్ కుమార్ హెచ్చరించారు.

# ఇంటర్సెప్టర్ వాహనాన్ని ప్రారంభించిన పోలీస్ కమీషనర్

నిజామాబాద్ . మార్చి 23 . (జన సంఘర్షణ)



నేడు నిజామాబాదు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఇంటర్సెప్టర్ వాహనాన్ని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఈ వాహనం ధర్నాలు , ఆందోళనల సమయంలో శాంతిభద్రతల పర్యవేక్షణకు, నేరాల నియంత్రణకు ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (ఏ.ఆర్) రామచంద్రరావు, నిజామాబాదు ఏసీపీ ప్రకాష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ (ఎం.టి.ఓ)శేఖర్ బాబు, (అడ్మిన్) ధరణి కుమార్ , (వెల్ఫేర్ ) సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుండి 45 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ . మార్చి 23 . ( జన సంఘర్షణ )




ఈ రోజు నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట ట్టప్రకారం పరిష్కరిం చాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని లిపోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 45 ఫిర్యాదు లను స్వీకరించారు.

# గాంధీ భవన్‌లో టీపీసీసీ అధికార ప్రతినిధుల కార్యవర్గ సమావేశం

హైదరాబాద్ ప్రతినిధి అంజిబాబు, మార్చి 23 (జన సంఘర్షణ):



గాంధీ భవన్లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ అధికార ప్రతినిధుల కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ మీడియా, కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డితో కలిసి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం,పలువురు అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్సిటీ బోటనీ విభాగంలో కే. సతీష్ కు డాక్టరేట్ ప్రదానం.

బోధన్ : మార్చి 23 జన సంఘర్షణ



తెలంగాణ విశ్వవిద్యాలయంలోని బోటనీ విభాగంలో కే. సతీష్ సోమవారం పిహెచ్.డి. డాక్టరేట్ ప్రదానం చేయబడింది.ఆచార్య బి.విద్యవర్ధిని పర్యవేక్షణలో కే.సతీష్ సోలానం జాన్తోకర్పం పెరుగుదల, దిగుబడిపై బ్రాసీనోస్టేరాయిడ్స్ మరియు సాలిసిలిక్ యాసిడ్ ప్రభావం అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని తెలంగాణ విశ్వవిద్యాలయానికి సమర్పించారు. సోమవారం సైన్స్ కళాశాల సెమినార్ హాలులో ఈ సిద్ధాంత గ్రంథంపై (వైవా వోస్) మౌఖిక పరీక్ష నిర్వహింపబడింది. ఈ మౌఖిక పరీక్షకు ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ గా ఉస్మానియా విశ్వవిద్యాలయం బోటనీ విభాగశీ ఆచార్య ఎస్.సీతారాం రావు విచ్చేసి సిద్ధాంత గ్రంథాలపై పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఆ సమాధానాలకు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పిహెచ్.డి. (వైవావోస్) మౌఖిక పరీక్ష కు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్ ప్రొఫెసర్ ఎం అరుణ, బోటనీ విభాగపతి డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ అలీమ్ ఖాన్ సైన్స్ డీన్., కంట్రోలర్ ఆచార్య కె. సంపత్ కుమార్, కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ డి.శ్రీనివాస్, వి. జలంధర్ తదితర విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో జిల్లా స్థాయిలో 77వ ర్యాంక్ సాధించిన పూజ

కోటగిరి/మార్చ్/23/(జన సంఘర్షణ)




కోటగిరి మండలం దేవుని గుట్ట తండా గ్రామానికి చెందిన ఎ. నారాయణ కుమార్తె పూజకు జిల్లా స్థాయిలో 77వ ర్యాంకు సాధించిన సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ ఉమ్మడి మండల అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు పోశెట్టి, కార్యదర్శి దేవి సింగ్ దేవుని గుట్ట తండా సర్పంచ్ కొర్ర రవి సమక్షంలో పూజకు పూలమాల శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు విద్యార్థిని ఎంపిక..

రాజంపేట :మార్చ్ 23 (జనసంఘర్షణ)



కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన విద్యార్థిని నవోదయ విద్యాలయ 6వతరగతి ప్రవేశ పరీక్షలు మండల ప్రజా పరిషత్ బీసీ కాలనీకి చెందిన విద్యార్థిని విభూది గీత శ్రీ 156 ర్యాంక్ సాధించి నిజంసాగర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించినందుకు విద్యార్థికి మాజీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పంపరి. నర్సింలు , ప్రధానోపాధ్యాయులు సాయ గౌడ్ విద్యార్థినీని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## సిద్ధిరామేశ్వరాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు..

బిక్కనూరు: మార్చ్ 23 (జనసంఘర్షణ)



మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి స్వయంభులింగ మహా క్షేత్రంలో కృత్తికా నక్షత్రంతో కూడిన పంచమి కావడంతో వివిధ ప్రాంతాల నుంచి దేవాలయానికి తరలివచ్చిన భక్తులు తమ తమ మొక్కుబడులను చెల్లించుకుని ఈశ్వరుని అనుగ్రహానికి పాత్రులు అయ్యారని ఆలయ అనువంశ అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ తెలియజేశారు. ఆలయ ముఖమండపంలో ముఖ్యంగా భక్తులు ఫల పంచామృతములు శుద్ధ గంగాజలములతో స్వామివారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. అలాగే వాహన పూజలు, అన్నప్రాసనలు, దేవుడి కళ్యాణం, మొదలైన కార్యక్రమాలు జరిగాయి. ఉదయం నుంచి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో కూడా భక్తులు విశేషంగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమాలలో అర్చకులు కొడకండ్ల సిద్ధగిరి శర్మ, న్యాలకంటి రాజేశ్వర శర్మ , ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.శ్రీధర్, పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు టీ.లింబాద్రి, ఉపాధ్యక్షులు ఏ. దయాకర్ రెడ్డి సభ్యులు ప్రభాకర్ గుప్త, నీల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గీత పారిశ్రమ సహకార సంఘం లో అవినీతికి పాల్పడుతున్న డి సాయ గౌడ్ డి శ్రీధర్ గౌడ్ పై అధికారులు చట్టరీత్యా చర్య తీసుకోవాలి

కోటగిరి/మార్చ్ 23/(జన సంఘర్షణ)



కోటగిరి మండల కేంద్రంలో టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్ డిమాండ్ కోటగిరి మండల కేంద్రంలో ఎస్ ఫంక్షన్ హాల్ లో కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ ని ఉద్దేశిస్తూ టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్ మాట్లాడుతూ కోటగిరి సహకార సంఘం గ్రూపు సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 242 గల గ్రూప్ సొసైటీలో 60 కల్లుగీత కార్మికు లా కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు. గత రెండు సంవత్సరాల నుండి కోటగిరి డిపో మేనేజ్మెంట్ గా డి సాయ గౌడ్ క్యాషియర్ గా డి శ్రీధర్ గౌడ్ కొనసాగుతున్నారు. కోటగిరి డిపో జమ ఖర్చులు లెక్కలు ఇలాంటి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల నుండి లక్షల రూపాయలు దోచుకొని దాచుకుంటున్నారు. షేర్ పార్టనర్లకు లెక్కలు చెప్పకుండా అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తూ ఇటు గీత కార్మికుల అటు సొసైటీ సభ్యులకు విభజించి పాలిస్తున్నారు చీమలన్నీ పుట్ట పెట్టుకుంటే అందులో విష నాగులు పండుకున్నట్టుగా తండ్రి కొడుకులు కల్లు సొసైటీ నీ చేతిలో తీసుకొని ఇష్టరాజంగా పాలిస్తున్నారు. అవినీతికి పాల్పడుతూ రాజ్యమేలుతున్నారు. నష్టాలు లాభాలు చూపించకుండా సొసైటీ సభ్యులకు డబ్బులు పంచకుండా రోజువారీగా వచ్చిన డబ్బులతో విలాసమైన జీవితాలు గడుపుతున్నారు . అవినీతికి పాల్పడుతున్న తండ్రి కొడుకుల పై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని ఈ విషయంపై నిజాంబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరెంట్ గారికి లిఖితపూర్వంగా ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈరోజు నుంచి కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం గ్రూపు సొసైటీ నీ పాలకవర్గం ద్వారా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు.ఏ. విఠల్ గౌడ్,టి సి ఎస్ ఉపాధ్యక్షులు.ఆర్.అరుణ్ కుమార్ గౌడ్, కార్యదర్శి. ఎస్.సాయి బాబా గౌడ్, గౌడ సంఘం నాయకులు. ఆర్.శ్యామ్ సుందర్ గౌడ్, ఆర్.రమేష్ గౌడ్, ఏం.నాగ గౌడ్,ఎస్.శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

◆ **తాసిల్దార్‌కి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు.**

హైదరాబాద్ ప్రతినిధి అంజిబాబు, మార్చి 23 (జన సంఘర్షణ):



కుత్బుల్లాపూర్ మండలం తాసిల్దార్‌కి సోమవారం రోజు జగద్గిరిగుట్టలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్నటువంటి వారిపైన అదేవిధంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం కొండపైన కొందరు తమ సొంత లాభం కొరకు పరశురాము గుడి అనుకొని ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో అధికారుల అనుమతులు లేకుండా అనాధికారికంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం చేస్తున్నటువంటి అక్రమ నిర్మాణం కొరకు, మల్లన్న దేవాలయానికి పక్కన ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాన్ని చుట్టు పహారి గోడతో నిర్మించి సుమారు 1500 చదరపు గజాల స్థలాన్ని కబ్జా చేసి ఆ ప్రహరీ గోడ లోపల రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు వారిపైన, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానానికి కేటాయించిన అటువంటి స్థలంలో సోమయ్య నగర్ కు అనుకొని ఉన్న దేవాలయస్థలాన్ని గతంలో కొందరు వ్యక్తులు దేవస్థానం ఈఓ దగ్గర దేవస్థానానికి నెల నెలలకు ఇట్టి స్థలాన్ని వాడుకున్నందుకు కిరాయి డబ్బులు ఇస్తానని ఒప్పందం కుదిరించుకొని ఇప్పుడు ఇట్టి స్థలంలో అధికారులు అనుమతులు లేకుండా అనధికారికంగా అక్రమ నిర్మాణం చేపట్టి ఇప్పుడు ఇది నా సొంత స్థలమని చెప్పుకుంటున్నాడు పోలీస్ స్టేషన్ కు వెళ్లే దారిలో ప్రభుత్వ స్థలంలో శివాలయం గుడి కట్టి దాని వెనుక ఉన్నటువంటి కాళీ స్థలాన్ని పూర్తిగా ఆక్రమించి అట్టి స్థలంలో రేకులతో కూడుకొని ఉన్న రూమును నిర్మాణం చేపడుతున్న వారిపైన, జగద్గిరిగుట్ట సర్వేనెంబర్ 348/1లో ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించవలసిందిగా కోరుతూ ఇట్టి స్థలంలో ప్రభుత్వ రెవెన్యూ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దారుకి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి జగద్గిరిగుట్ట 126 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, అరుణ్ కుమార్,లక్ష్మణ్, చంద్రకళ, మాధవి రెడ్డి షమీన్, వరలక్ష్మి, రమేష్, రవి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది.

## ప్రజా వాణి కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీని కలిసిన రాజన్న టీమ్

హైదరాబాద్ ప్రతినిధి అంజిబాబు, మార్చి 23 (జన సంఘర్షణ):



సోమవారం రోజు మూసాపేట్ మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో రాజన్న టీమ్ సభ్యులు బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డీసీని కలిసి పలు ప్రధానమైన సమస్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఎల్లమ్మబండలోని కొత్త వాటర్ ట్యాంకు వద్ద రోడ్డు వేసి చాలా రోజులు అయినా కూడా పేరుకుపోయిన మట్టిని తొలగించలేదని వెంటనే తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే ఇట్టి వాటర్ ట్యాంక్ నుండి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మ బండ వాటర్ సప్లై అవుతున్న తరుణంలో వాటర్ ట్యాంక్ వద్ద భద్రత కరువైందని. రాత్రుల పూట గంజాయి తాగే బ్యాచ్ లు కూర్చొని గంజాయి సేవించడంతో పాటు స్థానికులకు అభద్రతను కల్పిస్తున్నారని, ఇట్టి వాటర్ ట్యాంక్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలు వాచ్మెన్ ఉంచడం ద్వారా అసాంఘిక చర్యలు ఏవి జరగకుండా స్థానికులకు మేలు చేయగలరని కోరడం జరిగింది. ఎల్లమ్మ బండలో భారతీయ విద్యాలయ స్కూల్ వద్దగల కమ్యూనిటీ హాల్ నందు కొంతమంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా వారి పార్టీ బ్యానర్లు కమ్యూనిటీ హాల్ లోపల పెట్టడం, వారి సొంత వాహనాలు అక్కడ పార్కు చేసుకోవడం మిగతా 18 కాలనీలకు చెందిన వాసులకు అందుబాటులో లేకపోవడం చాలా విచారకరంగా మారిందని ఇట్టి కమ్యూనిటీ హాల్ అన్ని కాలనీవాసులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వెంటనే ఫ్లెక్సీలను తొలగించి అట్టి వ్యక్తుల చెర నుండి కమ్యూనిటీ హాల్ కి రక్షణ కల్పించి అన్ని కాలనీలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డీసీని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రాకేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ వర్క్స్ డీజీయం త్రినాథ్‌కి మందలపు సాయిబాబు చౌదరి వినతిపత్రం అందజేత

హైదరాబాద్ ప్రతినిధి అంజిబాబు, మార్చి 23 (జన సంఘర్షణ):



కెపిహెచ్బి సర్కిల్ వాటర్ వర్క్స్ డీజీయం త్రినాథ్ ని సోమవారం రోజు కెపిహెచ్బి కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ నేపథ్యంలో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని వసంత నగర్ పరిసర కాలనీలలోని అన్ని పేజీలకు నీటి సరఫరా సక్రమంగా అందించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. డీజీయం త్రినాథ్ కి ఈ నియోజకవర్గంలో పూర్తి అవగాహన ఉందని పూర్వం ఆయన చేసిన పనితీరుని ఆయనకు గుర్తుకు తేవడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత చేస్తున్న అభివృద్ధి ఫలాలను అట్టడుగు నా ఉన్న ప్రతి పేదవారికి అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆదేశాల మేరకు ప్రతి కాలనీలో తిరుగుతూ ప్రజా సమస్యలపై ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరా సవ్యంగా జరగాలని డీజియం త్రినాథ్ ని కోరడం జరిగింది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం    తెలుగు దినపత్రిక

మంగళవారం
24 మార్చి 2026

# రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి బీసీ సంక్షేమానికి కనీసం 25 వేల కోట్లు కేటాయించాలి!

- **3,24,234 కోట్ల బడ్జెట్లో 56.33 శాతమున్న బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు(3.8 శాతం) ఏ లెక్కన కేటాయించారు!**
- **మూడో బడ్జెట్లో సైతం బీసీలకు అన్యాయంతో బీసీ వర్గాల్లో తీవ్ర నిరాశ, నిస్పృహ, ఆగ్రహం!**
- **బీసీ నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించక పోవడం ఇది సాధారణ లోపంకాదు! నిర్మాణాత్మక అన్యాయం!**
- **స్వాతంత్ర్యం వచ్చి 79 ఎండ్లయిన బడ్జెట్లో సరిపడు నిధులు బీసీలకు అందని ద్రాక్షగానే మిగులుతుంది!**
- **డబ్బుల కొరత కాదు!బీసీలకు ప్రాధాన్యతలో పక్షపాతం! బీసీ లంటే చిన్న చూపు!బీసీలు ఏమి చేయలేరనే బావన!**
- **కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో భారీ హామీల ప్రకటన! అమల్లో ఆచరణలో జాప్యం!**
- **బీసీలకు కేటాయించిన నిధులు నిజంగా విడుదలవుతాయ! లేక అంకెల గారడీలానే మిగిలి పోతాయా వేచి చూడాల్సిందే!**
- **పొలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం**

కరీంనగర్ . మార్చి 23 (జన సంఘర్షణ )

రాష్ట్ర ప్రభుత్వం 2026 -2027 సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ రూ. 3,24,234 కోట్ల బడ్జెట్ ను శుక్రవారం రోజున శాసనసభలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన విషయం విధితమేనని,రాష్ట్ర జనాభాలో 56.33 శాతం ఉన్న బీసీలకు 3.8 శాతంతో కేవలం రూ.12,511 కోట్లు ఏ లెక్కన కేటాయించారో ప్రభుత్వం తేల్చి చెప్పాలని పొలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల సంక్షేమం కోసం ఎన్నో వాగ్దానాలు చేశారని, చేసిన వాగ్దానాలు నెరవేర్చడంలో చిత్త శుద్ధి కనబరచడం లేదని, రాష్ట్ర బడ్జెట్ను సవరించి బీసీ సంక్షేమానికి కనీసం రూ.25 వేల కోట్లు కేటాయించాలని అందుకు అసెంబ్లీలో అఖిలపక్ష నేతలందరూ సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని,ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మూడు సార్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు అన్యాయం జరుగుచుండేనని,ఈ బడ్జెట్లో బీసీలకు పెద్ద పీట వేస్తారని ఆశించి నిరాశ, నిశ్పహకు లోనైనామని నరేందర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో చేసిన హామీలు నెరవేర్చాలి! స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు, బడ్జెట్లో బీసీల సంక్షేమం కొరకు ప్రతి ఏడు రూ.20 వేల కోట్ల చొప్పున 5 ఏండ్లకు లక్ష కోట్ల బడ్జెట్ ను, బీసీ సబ్ ప్లానుకు చట్టబద్ధత ,జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేస్తామని,మహాత్మా జ్యోతిరావు పూలే విదేశీ విద్యనిధి పథకం,బీసి



కార్పొరేషన్,స్వయం ఉపాధి పథకాలకు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.రాష్ట్ర ప్రభుత్వానికి పలు స్పష్టమైన సూచనలతో విజ్ఞప్తి! ఆడంబరాల ఖర్చులు తగ్గించి, ప్రచార వ్యయాలను నియంత్రించి ఆ నిధులు బీసీ సంక్షేమానికి మళ్లించాలని, అభివృద్ధికై తెస్తున్న అప్పుల మాదిరిగానే, అప్పులు తెచ్చైన బీసీ సంక్షేమానికి నిధులు సమకూర్చాలని , బీసీ సంక్షేమానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు చేయాల ని రాష్ట్ర ప్రభుత్వానికి పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు

బిక్కనూరు:మార్చ్ 23 (జనసంఘర్షణ)



ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని సర్పంచ్ బల్యాల రేఖ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా సోమవారం మండల కేంద్రానికి చెందిన బోండ్ల స్రవంతి నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమాన్ని సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ ప్రారంభించారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉచిత షుగర్ పరీక్షలు




మార్చ్ 23 (జన సంఘర్షణ)

భిర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..భిర్కూర్ లయన్స్ భవనం లో 26 మందికి ఉచిత షుగర్ పరీక్షలు చేయడం జరిగింది.ఇందులో నుండి 6 గురికి గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ నారము ప్రవీణ్, లయన్ సభ్యులు సుధాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో కాగడాల జ్వాలలు

- **బాలానగర్‌లో మారుమోగిన విప్లవ నినాదాలు**

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మార్చి 23 (జన సంఘర్షణ):




కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో సోమవారం రోజు షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా డి.వై.ఎఫ్.ఐ, ఐద్వా, సిఐటీయు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా కాగడాల ర్యాలీ నిర్వహించారు. రాజుకాలనీ గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక ప్రధాన వీధుల గుండా సాగుతూ ప్రజల్లో దేశభక్తి జ్వాలలు రగిలించింది. కాగడాల కాంతులతో ముందుకు సాగిన కార్యకర్తలు విప్లవ నినాదాలతో ప్రాంతాన్ని మారుమోగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటీయు నాయకులు రాజశేఖర్, డి.వై.ఎఫ్.ఐ నాయకులు చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ త్యాగం యావత్ భారతదేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. యువతలో చైతన్యం కలిగించడమే ఈ ర్యాలీ లక్ష్యమని తెలిపారు. వారు ఇంకా మాట్లాడుతూ, భగత్ సింగ్ కలలు కనిన సమానత్వ సమాజం ఇప్పటికీ పూర్తిగా ఆవిష్కృతం కాలేదని, పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్మికులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం అవసరమని అన్నారు. యువత, కార్మికులు, మహిళలు ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆలోచనలు కేవలం చరిత్రలో మాత్రమే కాకుండా నేటి సమాజంలో కూడా మార్గదర్శక శక్తిగా నిలుస్తాయని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు భగత్ సింగ్ అమర్ రహే, ఇంక్విలాబ్ జిందాబాద్, యువత ఒక్కటైతే మార్పు సాధ్యం వంటి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగడాల ర్యాలీని చూసేందుకు స్థానిక ప్రజలు భారీగా చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మణిదీప్, ఐద్వా నాయకురాలు విజయ,భాగ్యలక్ష్మి,ఉమారాణి, సిఐటీయు శంకర్, ధర్మారావు, రాము, వెంకటయ్య విద్యార్థులు, మహిళలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగత్ సింగ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

# జేఎన్టీయూ కళాశాలలో ఘనంగా షహీద్ దివస్

- **విద్యార్థుల్లో దేశభక్తి చైతన్యం**

జన సంఘర్షణ బ్యూరో చీఫ్ . మార్చి 23 . (జన సంఘర్షణ )




అగ్రహారం జేఎన్టీయూ కళాశాలలో షహీద్ దివస్ సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మై భారత్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై (ఈజీ రైటింగ్) మరియు ఎలక్ట్రిషన్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మాట్లాడుతూ, “మనము నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ ప్రశాంతంగా జీవించడం వెనుక దేశ వీరుల త్యాగాలే కారణం” అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 23న జరుపుకునే షహీద్ దివస్, భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల మహా త్యాగాలను స్మరించుకునే పవిత్ర దినమని వివరించారు. 1931 మార్చి 23న లాహోర్ సెంట్రల్ జైలులో బ్రిటిష్ పాలకులు ఈ యువ వీరులను ఉరితీయడం దేశ చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని తెలిపారు. కేవలం 23-24 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరి త్యాగం ప్రతి యువతకు ఆదర్శమని అన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్, అధ్యాపకులు శ్రావణ్, రాజేష్, పూసల సంతోష్, రజినీకాంత్, జెస్సు అజీజ్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి భావాలు మరింత పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు

# భగత్ సింగ్ ఆశయాల సాధనకు విద్యార్థులు, యువత కృషి చేయాలి

- **తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పిలుపు**

జన సంఘర్షణ డెస్క్ .. మార్చి 23 .



భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహం వద్ద అమర వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ను స్మరించుకుంటూ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ...భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహా విప్లవ వీరులని పేర్కొన్నారు. వారి త్యాగస్ఫూర్తిని, పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా, వైద్య, ఉపాధి రంగాలలోని ప్రజావ్యతిరేక విధానాలు సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఏకమై, సమష్టిగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు.విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం, వైద్య సేవలను ప్రజలకు ఉచితంగా లేదా తక్కువ ధరలో అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. అమర వీరుల ఆశయాలను సాధించేందుకు ప్రజలు, ముఖ్యంగా విద్యార్థి-యువజనులు ముందుకు వచ్చి ఉద్యమాలు చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, వంశీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ మేరకు సుద్దాల లచ్చవ్వ కుటుంబానికి 5000 అందజేత

బోయిన్పల్లి మండలం . మార్చి 23 . ( జన సంఘర్షణ )



రాజకీయాల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాటంలోనే నిజమయిన నాయకత్వం ఉందని బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో జరిగిన సంఘటన రుజువు చేసింది. గ్రామానికి చెందిన సుద్దాల లచ్చవ్వ అనారోగ్య కారణాలతో ఈ రోజు మరణించగా గత ఎన్నికల సమయంలో గ్రామంలో ఎవరైనా చనిపోతే వారి దహన సంస్కారాల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని పెంచాల సౌమ్య మహేష్ హామీ ఇచ్చారు. లచ్చవ్వ చనిపోయిన విషయం తెలిసిన వెంటనే స్పందించి వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి , కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇచ్చిన మాట ప్రకారం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కష్టకాలంలో తమను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించటం పట్ల గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డ్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# రామయ్య భక్తులకు మజ్జిగ పంపిణీ

- **కొట్టే నాగ సునీత ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ**
- **వందల కిలోమీటర్లు రామయ్య ని దర్శించుకోవడానికి బయలుదేరిన పక్కు ప్రాంత ప్రజలు**

అశ్వారావుపేట జన సంఘర్షణ 23-3-2026




అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎలక్షన్‌లో గెలుపొందిన కొట్టే నాగ సునీత ఆధ్వర్యంలో రామయ్యని దర్శించుకోవడానికి పలు ప్రాంతాల నుంచి భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణ వేడుకకు లక్షల సంఖ్యలో భక్తులు పాదయాత్రగా వెళ్తున్నా భక్తులకు వారి ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో చల్లటి మజ్జిగ ఏర్పాటు చేసారు. భక్తులు తమ తోచినట్టు నడిచి వెళ్లే వాళ్లకు పండ్లు, బిస్కెట్‌లు, వాటర్ బాటిలు పంపిణీ చేయడం జరిగింది. అశ్వారావుపేట ప్రాంతం అంత జై శ్రీరామ్ జై హనుమాన్ అనే నినాదాలు లతో దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో పలు ప్రాంతాల నుంచి బయలుదేరిన భక్తులు.

# కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి



బోధన్/మార్చ్ 23/(జన సంఘర్షణ)

బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా ) పార్టీ ఆధ్వర్యంలో జాతీయోద్యమంలో బ్రిటిష్ తెల్లదొరలను గడగడలాడించిన వీర కిశోరాల చిత్రపటాలపై సామ్రాజ్యవాద వ్యతిరేకతే నిజమైన దేశభక్తి, మతం మత్తు- కులం కుళ్ళు, కుల మతాలకు వ్యతిరేకంగా పోరాడుదాం! అంటూ స్లొగన్స్ రాసిన ఫ్లెక్సీలను పట్టుకుని ప్రదర్శించడం జరిగింది.

## శ్రీ రామనవమికి ఏర్పాట్లకు సహకరించండి

**కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంతకి వినతి సమర్పించిన కీసర శ్రీరామచంద్ర స్వామి ఆలయ కమిటీ**




**కీసర జనసంఘర్షణ**
ఈనెల 27న జరుగనున్న శ్రీ శ్రీరామ నవమి వేడుకకు కావాల్సిన ఏర్పాట్లకు సహకరించాలని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత ను కీసర శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ కోరింది. ప్రతియేడు శ్రీ రామ నవమిలో భాగంగా కీసరలో శ్రీ సీతారా ముల కల్యాణం కన్నులపండుగల జరుపుకుంటామని నూతన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ రాయిల శ్రావణ్ గుప్త గుర్తుచేశారు. శానిటేషన్ తో పాటు కల్యాణం కు కావాల్సిన ఏర్పాట్లు చూడాలని, కల్యాణంకు అధికారికంగా తలంబ్రాలు సమర్పించాలని కోరారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అనబోయిన జంగయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్, బండారు శంకర్ గౌడ్, చినింగని బాల్ రాజ్, కన్నెబోయిన రమేష్, కోశాధికారి జూపల్లి రవీందర్, సంయుక్త కార్యదర్శిలు గోరంటి ప్రవీణ్, పిన్నింటి కృష్ణ రెడ్డి, జూపల్లి చంద్రయ్య, సలహాదారులు నాయకపు వెంకటేశ్, పన్నాల బుచ్చిరెడ్డి, ముద్దం వెంకటేశ్ యాదవ్, బెలిదె రమేశ్ గుప్త, చిత్తర్ల రమేశ్ గౌడ్, రామిడి ప్రభాకర్ రెడ్డి, కర్రె గణేశ్, శీలం మల్లేశ్, చినింగని భూపాల్, పన్నాల బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడి పిలుపుతో మాడుగులపల్లిలో బీజేపీ నేతల ముందస్తు అరెస్టులు




**ప్రజావారధి జనసంఘర్షణ :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, వాటికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం మాడుగులపల్లి మండలంలో ఉద్రిక్తతకు దారితీసింది. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి సిద్ధమవుతున్న తరుణంలో, పోలీసులు మండలంలోని కీలక నేతలను ముందస్తుగా అక్రమ అరెస్టులు చేశారు.ప్రభుత్వ తీరుపై విమర్శలు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ, ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే అరెస్టులకు పాల్పడుతోందని బిజెపి శ్రేణులు మండిపడ్డాయి. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని నేతలు విమర్శించారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వారు హెచ్చరించారు.పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డ వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ, మాడుగులపల్లి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, మాడుగులపల్లి బూత్ అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## 108 అంబులెన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ దానోజుల మనోహర్

**భద్రాద్రి జిల్లాలో సంజీవని ప్రాణదాతలుగా 108 అంబులెన్స్ సేవలు**



**అన్నపురెడ్డిపల్లి జనసంఘర్షణ**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలానికి కేటాయించినటువంటి 108 అంబులెన్స్ వాహనాన్ని ఈరోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీ రుద్దీన్ ఆదేశాల మేరకు భద్రాచలం డివిజన్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ దానోజుల మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అం బులెన్స్ లోనీ వైద్య పరిక రాలు మందులు మరియు వాహనం యొక్క ఫిట్నెస్ అన్ని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు తెలియ జేశారు. ఆయన మాట్లాడు తూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో 108 సేవలు అందరికీ అందుబాటులో ఉన్నాయని గోల్డెన్ అవర్ లో క్షతగాత్రులను హాస్పిటల్ కి తరలించడంలో అన్నపురెడ్డిపల్లి సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉంటారని తెలియ జేశారు అంబులెన్స్ లో అత్యాధునిక సాంకేతిక తో 24 గంటలు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ సేవలను అత్యవసర సమయంలో సద్వినియోగం చేసుకోవాలని అనుభవజ్ఞులైన సిబ్బందితో ఫిట్నెస్ కలిగిన వాహనాలు సేవలందించడానికి సిద్ధంగా ఉన్నాయి అని తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ మైనార్టీలకు మోసం చేసింది



**కోరుట్ల జనసంఘర్షణ :**
తెలంగాణ ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో నమ్మించి వంచించిందని. 'ముస్లిం డిక్లరేషన్' హామీలను ఈ బడ్జెట్లో తుంగలో తొక్కారని కోరుట్ల బి.ఆర్.ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ (ఆర్.టి.ఎఫ్) కోసం ?300 కోట్లు ఉంటే, ఈ బడ్జెట్లో దాన్ని 100 కోట్లకు తగ్గించారు. ?200 కోట్లు (66%) కోత విధించి ముస్లిం విద్యార్థుల చదువులను ఆపాలని చూస్తున్నారు ధ్వజమెత్తారు అలాగే ముస్లిం మహిళలకు షాదీ ముబారక్ కింద '1 తులం బంగారం' ఇస్తామన్న హామీకి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఇది పేద ముస్లిం ఆడబిడ్డలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. అలాగే బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గానికి 4,000 కిట్స్ ఇస్తే, కాంగ్రెస్ దాన్ని 1,200 కిట్స్కు తగ్గించింది. 70% పేద కుటుంబాలకు పండుగ కానుక దూరం చేశారని ప్రశ్నించారు..స్వయం ఉపాధి కింద లక్షా 20 వేల మంది యువత లోన్ల కోసం అప్లై చేసుకుంటే, ఒక్కరికైనా సబ్సిడీ ఇచ్చారా? మైనార్టీ బంధు, కుట్టు మిషన్ల పంపిణీ పథకాలను ఎందుకు అటకెక్కించారు? అని అన్నారు. అలాగే గురుకులాల (టి.ఎం.ఆర్.ఈ.ఐ.ఎస్) ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కార్పొరేట్ స్థాయిలో ఉన్న మైనారిటీ స్కూళ్లకు నిధులు ఆపేసి, మెస్ బిల్లులు పెండింగ్లో పెట్టి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు. గతంలో 204 మైనార్టీ గురుకుల స్కూలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక స్కూలు అయిన నిర్మాణం చేశారా అని ప్రశ్నించారు. కనీసం ఉన్న స్కూల్లో కూడా నిధులు కేటాయించడం లేదని తెలిపారు.. ఈ విధంగా మైనార్టీలను కాకుండా సంపన్న వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫహీం, 15వ వార్డు కౌన్సిలర్ బాబా, 19వ వార్డు కౌన్సిలర్ ఎండి.మోసిన్, 32వ వార్డు కౌన్సిలర్ వసీం, నాయకులు ఎండి.సనావోద్దీన్, అస్లాం ఖురేషి, వసిక్ రెహ్మాన్, ఆబిద్ ఖాన్, ఇమ్రాన్, అజ్మత్, తైసీర్, నద్దు తదితరులు పాల్గొన్నారు...

## ఫై ఆక్సిస్ లను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ జనసంఘర్షణ :**
ఉప్పల్ డివిజన్ మెయిన్ రోడ్ ఏర్పాటు చేసిన ఫై యాక్సిస్ కన్సల్టెంట్ ఆఫీస్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,ఆదివారం జరిగిన ఫై ఆక్సిస్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి,ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ మన ప్రాంతంలో ఫై ఆక్సిస్ ఎబ్రాడ్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్స్ కార్యాలయం ప్రారంభమవుతున్న ఈ శుభసందర్భం ఎంతో ఆనందదాయకం. విదేశీ విద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందించే ఈ సంస్థ, వారి కలలను నిజం చేసేందుకు ఒక మంచి వేదికగా నిలుస్తుంది.అనుభవజ్ఞులైన కౌన్సిలర్ల సహాయంతో భవిష్యత్తుకు సరైన దిశలో ముందుకు సాగేందుకు ఇది గొప్ప అవకాశం.ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందుతూ, ఎంతో మంది విద్యార్థులకు ఉపయోగపడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున,ఈ కార్యక్రమంలో యజమాన్యాలు తిరుపతిరెడ్డి, ఆకటి ఆగం రెడ్డి, నరేష్ ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి, పాల్గొన్నారు

## చర్చి కాలనీలో అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..!

- చర్యలకు ఆదేశించిన వాటర్ వర్క్స్ ఎండీ
- తక్షణమే పనులు చేపట్టాలని కోరిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ జనసంఘర్షణ :**
ఉప్పల్ డివిజన్ లోని చర్చి కాలనీలో నిధులు మంజూరైనప్పటికి డ్రైనేజీ నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేపట్టలేదు.సోమవారం చర్చి కాలనీలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి స్థానిక సమస్యలపై తెలుసుకునేందుకు వచ్చారు.డ్రైనేజీ నిర్మాణ పనులు ఇంకా చేపట్టలేదని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు.వెంటనే వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి దృష్టికి ఇదే విషయంపై వివరించారు. పనులు చేపట్టని కాంట్రాక్టు సంస్థ పేరును బ్లాక్ లిస్టులో పెట్టాలని పరమేశ్వర్ రెడ్డి కోరారు.తక్షణమే ఆ పని చేయనున్నట్టుగా ఎండీ అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు.

**చర్చి కాలనీని సందర్శించనున్న అధికారుల బృందం**

చర్చి కాలనీని మంగళవారం వాటర్ వర్క్స్ అధికారుల బృందం సందర్శించనుంది. అధికారి పంకజ ఆధ్వర్యంలో చర్చి కాలనీలో వాటర్ వర్క్స్ అధికారుల బృందం సందర్శించనుంది. తక్షణమే డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టేందుకు కావాల్సిన చర్యలు చేపట్టనున్నారు. ఈకార్యక్రమంలో చర్చి కాలనీ అధ్యక్షులు జాన్ విల్సన్, పోలిశెట్టి సుధాకర్,రత్న రెడ్డి,సతీష్, డేవిడ్, వినోద్,లుకాస్,లుది రెడ్డి,భాస్కర్, సందీప్,వినయ్, కిరణ్, రాజు, రాయన్న ,మేరీ, సుమలత రెడ్డి, వినాశమ్మ , రోస్ మేరి, పుష్పాలమ్మ, లూకాస్, లక్ష్మ రెడ్డి, శామ్యూల్, బాలస్వామి, వినోద్, జై రాజ్, పాల్గొన్నారు,

## భర్తను హత్య చేసి సహజ మరణంగా చిత్రీకరించిన భార్య,ఆమె సహచరుడు అరెస్ట్

**చంద్రుగొండ జనసంఘర్షణ :**
చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిప్పనపల్లి గ్రామం, డి.వి. నగర్ కాలనీలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన జాఫర్ కేసులో పోలీసులు కీలక మలుపు తిప్పారు. మొదట ఈ కేసు అనుమానాస్పద మృతిగా నమోదు చేయబడగా, దర్యాప్తు, వైద్యుల అభిప్రాయం, సాక్షుల వాంగ్మూలాలు, నిందితుల ఒప్పుకోలు ఆధారంగా ఇది హత్య కేసుగా తేలింది. ఈ కేసులో మృతుడి భార్య ఎస్.డి. ఖతీజా, ఆమెతో అక్రమ సంబంధం కలిగిన షేక్ మీరా సాహెబ్, లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.దర్యాప్తులో నిందితులు తెలిపిన వివరాల ప్రకారం, ఖతీజా తన భర్త జాఫర్తో తరచూ కుటుంబ కలహాలు పడుతూ ఉండేది. ఇదే సమయంలో ఆమెకు ఏలూరు జిల్లా చింతలపూడి గ్రామానికి చెందిన షేక్ మీరా సాహెబ్తో పరిచయం ఏర్పడి, అది అక్రమ సంబంధంగా మారింది. తమ సంబంధానికి జాఫర్ అడ్డుగా ఉన్నాడని భావించి, తేదీ 11-03-2026 రాత్రి ఇద్దరూ కలసి జాఫర్పై దాడి చేసి, దిండు ముఖంపై అదిమిపట్టి, శ్వాస ఆడకుండా చేసి హత్య చేసినట్లు విచారణలో బయటపడింది. అనంతరం సహజ మరణంలా నమ్మించి ఖననం చేయించినట్లు వెల్లడైంది.తరువాత కేసు దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో, వారి ఒప్పుకోలు ఆధారంగా నేరానికి ఉపయోగించిన ఎపీ 37 బు 2050 బజాజ్ సీటి 100 మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్లు, అలాగే మృతుడిని ఊపిరాడకుండా చేయడానికి ఉపయోగించిన దిండు

## గ్రామాభివృద్ధికి కట్టుబడి... వెల్దండలో సీసీ రోడ్ల పనుల ప్రారంభం

**వెల్దండ జనసంఘర్షణ :**
కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధికి మరొక ముందడుగు పడింది. గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రెండవ వార్డు పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడారు.




Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co